www.akshratimes.com
తెలుగు దినపత్రిక
అక్షర టైమ్స్
మా అక్షరం ప్రజల పక్షం
అనంతపురము జిల్లా / శ్రీ సత్యసాయి జిల్లా



# మావిగన్ ఆలోచన జగన్ పిచ్చి తనానికి నిదర్శనం

**ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వాల్మీకి బోయ వెల్ఫేర్, డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ అంకె ఈశ్వరయ్య**

**అనంతపురం,జూలై02.అక్షర టైమ్స్:-** మావిగన్ వర్సెస్ అమరావతి పేరుతో రాష్ట్రంలో శాంతిభద్రతలు దెబ్బతీసేరకంగా రాష్ట్రంలో పెట్టుబడులు రాకోకుండా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి రాజధాని లేకుండా చేయాలని చూస్తున్న జగన్మోహన్ రెడ్డికి ప్రజలే బుద్ధి చెబుతారని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వాల్మీకి బోయ వెల్ఫేర్, డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ అంకె ఈశ్వరయ్య పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దేశంలో ఉన్న అన్ని పార్టీల నాయకులు ఆంధ్రప్రదేశ్ కి శాశ్వత రాజధాని అమరావతి అని ముక్తకంఠంతో ఒప్పుకుంటే ఆంధ్రప్రదేశ్ లో ఉన్న వైసీపీ పార్టీ మాత్రమే ఈరోజు ఆంధ్రప్రదేశ్ కి అమరావతి రాజధాని ఒప్పుకోవడం లేదు అంటే ఆంధ్రప్రదేశ్ పైన జగన్మోహన్ రెడ్డికి ఎంత ద్వేషముందో అర్థమవుతోందన్నారు. రాష్ట్రంలో కులాల మధ్య, మతాల మధ్య, ప్రాంతాల మధ్య చిచ్చులు పెట్టి రాష్ట్రంలో శాంతిభద్రతలు లేకుండా చేయాలన్న జగన్ రెడ్డి నిర్ణయాలకు ప్రజలు తీవ్రంగా మండిపడుతున్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అభివృద్ధి కోసం ఎన్డీఏ ప్రభుత్వం ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ రాష్ట్రంలో పెట్టుబడుల కోసం, రాష్ట్ర అభివృద్ధి కోసం తీవ్రంగా కష్టపడుతున్నారు. మావిగన్ వర్సెస్ అమరావతి పేరుతో జగన్మోహన్ రెడ్డిలో పిచ్చి పరాకాష్టకు చేరింది. 11 సీట్లకు పరిమితమైన జగన్ రెడ్డి ఇప్పటికి కూడా బుద్ధి లేకుండా రాష్ట్రంపై విషం చుమ్ముతున్నారు. గతంలో మూడు రాజధానులు పేరుతో రాష్ట్రాన్ని భ్రష్టు పట్టించి మరొకసారి మావగన్ పేరుతో రాష్ట్రంలో అభివృద్ధికి విఘాతం కలిగించే రకంగా ఆయన చేస్తున్న ప్రయత్నాలను తీవ్రంగా ఖండిస్తున్నాను అని వాల్మీకి బోయ వెల్ఫేర్, డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ అంకె ఈశ్వరయ్య తీవ్రంగా హెచ్చరించారు.



# పని రోజులు పెరిగాయి కూలీ పెరిగింది

**వీబీ జీ రామ్ జీ పథకం ప్రారంభం సందర్భంగా ఎమ్మెల్యే పరిటాల సునీత**
**ఉపాధి హామీ కూలీలతో కలిసి పనిచేసిన ఎమ్మెల్యే సునీత**
**కూలీలకు ఆత్మీయ పలకరింపు.. కొత్త పథకంపై సందేశం**
**పథకం అమలులో రాజకీయాలు ఉండవన్న ఎమ్మెల్యే సునీత**






**అనంతపురం,జూలై02.అక్షర టైమ్స్:-** వీబీ జీ రామ్ జీ పథకం వలన కూలీలకు పనిరోజులు పెరిగాయని అలాగే వారికిచ్చే కూలీ కూడా పెరిగిందని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. ఉపాధి హామీ పథకంలో మార్పులు తెస్తూ కేంద్ర ప్రభుత్వం కొత్తగా తీసుకొచ్చిన వీబీ జీ రామ్ జీ కార్యక్రమం ప్రారంభోత్సవంలో పాల్గొన్నారు. పథకం ప్రారంభం సందర్భంగా కనగానపల్లి మండలం దాదులూరు పంచాయతీ కుర్లపల్లి గ్రామంలో కూలీలతో సమావేశమయ్యారు. ఇటీవల కూలీలు చెక్ డ్యాం నిర్మాణం చేపట్టగా.. అక్కడ వీబీ జీ రామ్ జీ పేరును పూలతో ప్రత్యేకంగా అలంకరించారు. ఎమ్మెల్యే సునీత కూలీలతో కలిసి కాసేపు పనులు చేశారు. అనంతరం వారితో మాట్లాడుతూ.. ఎవరెవరు ఎన్ని రోజులు పని చేశారు. ఎంత వేతనం వచ్చిందన్న అంశాల గురించి తెలుసుకున్నారు. ఆ తర్వాత రాప్తాడు ఎంపీడీఓ కార్యాలయంలో పథకం ప్రారంభాన్ని ప్రత్యక్ష ప్రసారం ద్వారా వీక్షించారు. తిరుపతిలో కేంద్ర మంత్రి చౌహాన్, ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ప్రసంగాలను వీక్షించిన అనంతరం కూలీలు మహిళలతో కలిసి కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓతో పాటు అధికారులు, కూటమి నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీత మాట్లాడుతూ ఉపాధి హామీ పథకాన్ని కూలీలకు మరింత చేరువచేసేందుకు కేంద్ర ప్రభుత్వం కొన్ని మార్పులు చేస్తూ వీబీ జీ రామ్ జీ పథకాన్ని తీసుకొచ్చిందన్నారు. దేశవ్యాప్తంగా ఇవాళ్టి నుంచి ఈ పథకం అమల్లోకి వచ్చిందన్నారు. గతంలో వంద రోజులు మాత్రమే ఉన్న పని దినాలను ఇప్పుడు 125 రోజులకు పెంచారన్నారు. మన రాష్ట్రంలో గతంలో 307 రూపాయలు కూలీ ఉండగా.. దానికి అదనంగా 5రూపాయలు పెంచి 312 రూపాయలు చేశారన్నారు. గతంలో కేంద్ర ప్రభుత్వం 90 శాతం నిధులు ఇవ్వగా 10 శాతం రాష్ట్ర వాటా ఉండేది అన్నారు. అయితే ఇప్పుడు కేంద్ర ప్రభుత్వం 60 శాతం నిధులు ఇస్తుందని రాష్ట్ర ప్రభుత్వం 40 శాతం భరించాల్సి ఉంటుందన్నారు. 30 శాతం అదనంగా రాష్ట్ర ప్రభుత్వంపై భారం పడినప్పటికీ ఈ పథకాన్ని సమర్థవంతంగా అమలు చేసేలా ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ చర్యలు తీసుకుంటున్నారన్నారు. కూలీలంతా దీనిని సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే సునీత సూచించారు. కనీసం నాలుగు గంటల పాటు పనిచేసి పూర్తిస్థాయి కూలీ తీసుకోవాలన్నారు. గతంలో లాగా కూలీల విషయంలో రాజకీయాలు ఉండవన్నారు పనిచేసిన ప్రతి ఒక్కరికి డబ్బు జమవుతుందన్నారు. ఈ విషయంలో అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షణ ఉండాలని ఎమ్మెల్యే సునీత ఆదేశించారు.

# ప్రోటోకాల్ కు తూట్లుమొద్దు నిద్రలో ఉన్నతాధికారులు

**ఎవరు ఇచ్చారు కాల్వ భరత్ కి నగరవనం ప్రారంభించే అధికారం**



**రాయదుర్గం,జూలై02.అక్షర టైమ్స్:-** రాయదుర్గం నగరవనం అభివృద్ధి పనుల్లో భారీగా అకతవకలు జరిగాయి అంటూ సంచలన ఆరోపణలుజిల్లా కలెక్టర్ ఓసారి రాయదుర్గం వైపు చూడండి అంటూ బిఎస్పి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిందనూరు నాగరాజు తీవ్రమైన ఆరోపణలు చేశారు.ఎమ్మెల్యే తనయుడి అయితే చాలా ఏమయినా చేసేయొచ్చాకనీసం ఎమ్మెల్యే కాల్వకైన తెలియదా ప్రోటోకాల్ అమలయ్యే విషయంనగరవనం పనుల్లో అవినీతికి పాల్పడిన దామోదర్ రెడ్డి, రామాంజనేయులు పై తక్షణమే విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు.అధికారులు, ఎమ్మెల్యే శ్రీనివాసులు జరిగిన అవినీతిపై స్పందించకపోతే డిప్యూటీ సీఎం దృష్టికి తీసుకెళ్తాం భరత్ రాయదుర్గం మండలంలో నిన్నటి దినం నగరవణాన్ని ఎమ్మెల్యే తనయుడు కాల్వ భరత్ ప్రారంభించడానికి బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిందనూరు నాగరాజు తీవ్రంగా తప్పుపట్టారు. అసలు ఏ అధికారం ఉందని అతనితో ప్రారంభిస్తారని ప్రశ్నించారు. రాయదుర్గంలో ప్రోటోకాల్ ఇంతగా ఉల్లంఘన జరుగుతుంటే ఉన్నత అధికారులు ఉన్నట్టా లేనట్టా అంటూ ప్రశ్నించారు. నగర వనానికి రెండు కోట్లు ఖర్చయిందని చెప్పడం ఆశ్చర్యంగా ఉందన్నారు. ఏ దానికి ఎంత ఖర్చు అయ్యిందో ప్రజలకు తప్పక తెలపాలన్నారు. నగరవనం పనులలో అవినీతి అక్రమాలు జరిగాయంటూ ఆరోపణలు చేశారు. వెంటనే ఉన్నత అధికారులు ప్రోటోకాల్ ఉల్లంఘన పై సంబంధిత అధికారులపై శాఖ పరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అవినీతికి పాల్పడిన దామోదర్ రెడ్డి, రామాంజనేయులపై తక్షణమే విచారణ చేపట్టి వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. రాయదుర్గం సీనియర్ నాయకులు ప్రస్తుత ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్, రాష్ట్ర పోలిట్ బ్యూరో సభ్యుని హోదాలో ఉన్న కాల్వ శ్రీనివాసులు ప్రోటోకాల్ అమలు పరచడంలో విఫలం చెందారన్నారు. రాయదుర్గం నియోజకవర్గం లో గతంలోనూ అధికారులు అత్యుస్థాహం ప్రవర్తిస్తూ ప్రోటోకాల్ కు దగ్గరుండి తూట్లు పొడుస్తుండడం దుర్మార్గమన్నారు. ఇంజనీరింగ్ అధికారులతో నగర వనానికి ఖర్చయిన లెక్కలను ఆధారాలతో సహా ప్రజలకు తెలపాల్సిన బాధ్యత ఎమ్మెల్యే కాలువ శ్రీనివాసులు పై ఉందని పేర్కొన్నారు. ఎమ్మెల్యే గనుక జరిగిన అవినీతిపై విచారణ చేపట్టి చర్యలు తీసుకోకపోతే బహుజన్ సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో తాము డిప్యూటీ సీఎం దృష్టికి తీసుకెళ్తామని అక్కడ కూడా స్పందన కరువైతే సుప్రీం కోర్టుకెళ్లి కేసు దాకలు చేసి అవినీతి ఆరోపణలకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకునేలా ముందుకెళ్తామని హెచ్చరించారు.

# పామిడి మండల వ్యాప్తంగా వికసిత్ భారత్ జి రామ్ జీ







**పామిడి,జూలై02.అక్షర టైమ్స్:-** రాష్ట్ర ప్రభుత్వం, జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఎంపీడీవో తేజోష్ణ ఆధ్వర్యంలో పామిడి మండలం వ్యాప్తంగా గురువారం వికసిత్ భారత్ జి రామ్ జి (ఉపాధి మిషన్) కార్యక్రమాన్ని ఘనంగా ప్రారంభించారు. స్థానిక పామిడి పంచాయతీ కార్యాలయం నందు ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ గతంలో గ్రామీణ మహాత్మా గాంధీ ఉపాధి హామీ పథకంను ప్రధానమంత్రి నరేంద్రమోడీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం వాటిని వికసిత్ భారత్ జి రామ్ జి (ఉపాధి మిషన్ ప్రోగ్రాం)గా మార్చబడినదని. ఇందులో భాగంగా ఉపాధి హామీ కూలీలకు పని దినములు పెంచడం అయినదని, గతంలో వంద రోజులు ఉండేదని ప్రస్తుతం వికసిత్ భారత్ జిరామ్ జి పథకం ద్వారా 125 రోజులు పని దినములుగా పెంచడం అయినదన్నారు. సంపూర్ణ గ్రామీణ అభివృద్ధిని సాధించడం కోసం మాత్రమే ఈ కార్యక్రమాన్ని తలపెట్టడమైనది అన్నారు. ఈ పథకం కోసం కేంద్ర ప్రభుత్వం వాటా ఏడాదికి ?7,700, రాష్ట్ర ప్రభుత్వం వాటా 4,300 మొత్తం 12 వేల కోట్లతో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పెట్టుబడులతో నిర్వహిస్తున్నాయని ఆమె పేర్కొన్నారు. దీనివల్ల గ్రామ పంచాయతీలలో అభివృద్ధి కోసం తీర్మానం ప్రకారం పనులు నిర్వహించుకోవచ్చు అన్నారు. గ్రామంతో పాటు పరిసర ప్రాంతాలను అభివృద్ధి చేసుకోవచ్చన్నారు. ముఖ్యంగా రోడ్లు, డ్రైనేజీలు,విద్యుత్ సచివాలయాలు, దేవాలయాలు,కమిటీ హాల్, చెరువులు కుంటలు పూడిక తీసివేత, ఉద్యాన పండ్లతోటలు, గ్రామానికి గ్రామానికి గల రోడ్లు,పాఠశాలు తదితర గ్రామానికి కావాల్సిన వనరులు వసతులు నిర్మించుకోవచ్చు అన్నారు. ఈ పథకంలో భాగంగా గ్రామీణ అభివృద్ధిని ఆరు నెలల పాటు నిర్వహించుకోవచ్చు అన్నారు. పంచాయతీ కార్యాలయంలో పాలకులు లేదా అధికారులు ప్రజలు గ్రామాభివృద్ధి కోసం అజెండా, తీర్మానం తయారు చేసుకుని అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. గతంలో కన్నా వికసిక్ భారత్ జి రామ్ జి పథకం ప్రకారం ప్రతి ఉపాధి కూలీకి రోజుకు 312/ రూపాయలకు తక్కువ కాకుండా కూల్లు పడేలా పనులు చేపించుకోవాలని ఫీల్డ్ అసిస్టెంట్లకు టెక్నికల్ అసిస్టెంట్లకు సూచించారు. నీతి నిజాయితీగా అవినీతి అక్రమాలకు చోటు లేకుండా నిబంధనల ప్రకారం మన గ్రామాన్ని మనం అన్ని రకాల అభివృద్ధి పథంలో నడిపిద్దాం అనే భావం కూలీలకు అధికారులకు గ్రామ పెద్దలకు గ్రామప్రజలకు ఒకే ధ్యేయంగా పట్టుదలతో అభివృద్ధి చేసుకోవాలన్నారు. మండలంలోని ప్రతి గ్రామంలో పంచాయతీల అధికారుల ఆధ్వర్యంలో ఈ పథకాన్ని ప్రారంభించడం అయినదని, ఈ కార్యక్రమం దేశవ్యాప్తంగా ప్రతి గ్రామాలలో ప్రారంభించడమైనది అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో తేజోష్ణ, డిప్యూటీ ఎంపీడీవో అస్వర్థ నాయుడు, పంచాయతీ పరిధిలోని 7,సచివాలయాల సిబ్బంది, కార్యదర్శులు,కూటమి నాయకులు ప్రభాకర్ చౌదరి, గౌస్ పీరా, జింకల సంజీవ, మోహన్ కృష్ణ, హుస్సేన్ పీర, గోమాతి శంకర్, ధనుంజయ,రాము,అంజి నాయక్, కుమారస్వామి, ఉపాధి కూలీలు, ఫీల్డ్ అసిస్టెంట్,టెక్నికల్ అసిస్టెంట్లు తదితర నాయకులు కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.

# వృద్ధులు,వికలాంగుల ఇళ్ల వద్దకే రేషన్ అందించాలి

**ప్రభుత్వ నిబంధనలు పాటించడం లేదని రేషన్ డీలర్లపై ఆరోపణ**
**ప్రేక్షక పాత్రలో సివిల్ సప్లై అధికారులు**
**సిపిఐ మండల నాయకుడు చల్లా శ్రీనివాసులు**
**సమస్యలు పరిష్కరించకపోతే ఆందోళనకు హెచ్చరిక**




**ముదిగుబ్బ,జూలై02.అక్షర టైమ్స్:-** రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించిన నిబంధనల ప్రకారం వృద్ధులు, వికలాంగుల ఇళ్ల వద్దకే రేషన్ సరుకులను పంపిణీ చేయాల్సి ఉన్నప్పటికీ మండలంలోని పలువురు రేషన్ డీలర్లు ఆ నిబంధనలను అమలు చేయడం లేదని సిపిఐ మండల నాయకుడు చల్లా శ్రీనివాసులు ఆరోపించారు. గురువారం విడుదల చేసిన ప్రకటనలో ఆయన ఈ విషయాన్ని వెల్లడించారు. వృద్ధులు, వికలాంగులకు ప్రతి నెల 26వ తేదీ నుంచి ఒకటో తేదీ వరకు వారి ఇళ్ల వద్దకే రేషన్ సరుకులు అందించాల్సి ఉండగా, కొంతమంది డీలర్లు కేవలం టోకెన్లు ఇచ్చి సరుకుల కోసం రేషన్ దుకాణాల వద్దకే రప్పిస్తున్నారని విమర్శించారు. టోకెన్లు పొందిన వారికి ముందుగా సరుకులు ఇవ్వాల్సి ఉన్నా, ఇతర కార్డుదారులతో పాటు వృద్ధులు, వికలాంగులను కూడా గంటల తరబడి క్యూలో నిలబెడుతున్నారని పేర్కొన్నారు. రేషన్ పంపిణీని పర్యవేక్షించాల్సిన సివిల్ సప్లై అధికారులు కూడా ఈ అంశంపై స్పందించకపోవడంతో డీలర్లు మరింత నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని శ్రీనివాసులు ఆరోపించారు. దీంతో వృద్ధులు, వికలాంగులు సకాలంలో రేషన్ పొందలేక ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. అలాగే ప్రతి నెల 1 నుంచి 15వ తేదీ వరకు రేషన్ పంపిణీ జరగాల్సి ఉండగా, ముఖ్యంగా ముదిగుబ్బలోని కొంతమంది డీలర్లు ఒకటి లేదా రెండు రోజులు మాత్రమే సరుకులు పంపిణీ చేసి చేతులు దులుపుకుంటున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయని పేర్కొన్నారు. కొందరు డీలర్లు నిర్దేశిత సమయాల్లో దుకాణాల వద్ద అందుబాటులో లేకపోవడంతో కార్డుదారులు గంటల తరబడి వేచి చూసి నిరాశతో వెనుదిరుగుతున్నారని తెలిపారు. రోజువారీ కూలీలు సైతం తమ పనులను వదిలి పలుమార్లు రేషన్ దుకాణాల చుట్టూ తిరగాల్సిన పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు జోక్యం చేసుకుని వృద్ధులు, వికలాంగుల ఇళ్ల వద్దకే రేషన్ సరుకులు పంపిణీ అయ్యేలా చర్యలు తీసుకోవాలని, అలాగే అన్ని కార్డుదారులకు నిర్దేశిత గడువులో రేషన్ అందేలా పర్యవేక్షణను కట్టుదిట్టం చేయాలని చల్లా శ్రీనివాసులు విజ్ఞప్తి చేశారు.సమస్యను వెంటనే పరిష్కరించకపోతే సిపిఐ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని ఆయన హెచ్చరించారు.

# ప్రజా సమస్యల పరిష్కారమే ప్రభుత్వ లక్ష్యం

**మంత్రి పయ్యావుల కేశవ్**




**ఉరవకొండ,జులై02.అక్షర టైమ్స్:-** మండల పరిధిలోని కౌకుంట్ల గ్రామంలోని రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన ప్రజా దర్బార్ కార్యక్రమానికి ప్రజల నుంచి విశేష స్పందన లభించింది. జిల్లా నలుమూలలతో పాటు ఉరవకొండ నియోజకవర్గంలోని పలు మండలాల నుంచి పెద్ద సంఖ్యలో ప్రజలు హాజరై తమ వ్యక్తిగత, సామాజిక సమస్యలకు సంబంధించిన వినతిపత్రాలను మంత్రికి అందజేశారు. రాష్ట్ర ఆర్థిక, ప్రణాళిక, వాణిజ్య పన్నులు మరియు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ ప్రతి అర్జీని ఓపికగా పరిశీలించి, బాధితుల సమస్యలను స్వయంగా అడిగి తెలుసుకున్నారు. అనంతరం సంబంధిత శాఖల అధికారులతో నేరుగా ఫోన్‌లో మాట్లాడి, అందిన అర్జీలను అత్యంత ప్రాధాన్యంతో పరిశీలించి తక్షణమే పరిష్కార చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ప్రజల సమస్యల పరిష్కారమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని పేర్కొన్న మంత్రి, ప్రజలకు ప్రభుత్వం ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటుందని తెలిపారు. సమస్యల పరిష్కారంలో ఎలాంటి నిర్లక్ష్యం ఉండకూడదని అధికారులను హెచ్చరించారు. ప్రజలతో ఆప్యాయంగా మమేకమైన మంత్రి పయ్యావుల కేశవ్, ప్రతి అర్జీకి న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామని భరోసా ఇవ్వడంతో ప్రజలు సంతృప్తి వ్యక్తం చేశారు. ప్రజల సమస్యలను నేరుగా విని, అక్కడికక్కడే అధికారులతో మాట్లాడి పరిష్కారానికి చర్యలు తీసుకోవడం పట్ల అర్జీదారులు మంత్రికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# తాడిమర్రిలో ఉపాధి హామీ పథకం పనులు ప్రారంభం



**తాడిమర్రి,జూలై02.అక్షర టైమ్స్:-** తాడిమర్రి మండలంలో గురువారం తాడిమర్రి పంచాయతీలో పథకంను ప్రారంభం చేయడం జరిగింది. ఇందులో భాగంగా వీరనారప్ప పొలం నందు వర్షపు నీటి సంరక్షణ కోసం వాటర్ హార్వెస్టింగ్ పాండ్ పనిని ఎంపిడిఓ వెంకట రంగా రావు, ఏపీఓ అనిల్ కుమార్ రెడ్డి తో కలసి కూటమి నాయకులైన టీడీపీ కన్వీనర్ కూచి రాము,టీడీపీ నాయకులు హర్ష,బీజేపీ కన్వీనర్ రామ్మోహన్,టీడీపీ నాయకులు పక్కీరా రెడ్డి, రంగయ్యలతో కలసి కొబ్బరికాయ కొట్టి ప్రారంభం చేశారు, ముందుగా టీడీపీ కన్వీనర్ కూచి రాము మరియు బీజేపీ కన్వీనర్ రామ్మోహన్ లు ఇద్దరు మాట్లాడుతూ ఎన్ డి ఏ ప్రభుత్వం ఉపాధిహామీ పథకం బదులుగా నూతనంగా వికసిత్ భారత్ పథకాన్ని తీసుకొచ్చిందని, తద్వారా కూలీలకి ఏడాదికి 125 రోజులు పనులను కల్పించడం, వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి కోసం ఎక్కువగా ప్రధాన్యతనిస్తూ నిధుల కేటాయింపు కూడా ఎక్కువగా ఉంటుందని, 16 డిపార్ట్మెంట్ల కన్వెర్జెన్స్ తో కూడా గ్రామాల్లో మౌలిక సదుపాయాలు కల్పించి తద్వారా గ్రామీణ ప్రాంతాలను సర్వతో ముఖాభివృద్ధి కోసం కృషి చేస్తోందని తెలిపారు. తర్వాత ఎంపిడిఓ రంగారావు మాట్లాడుతూ గ్రామ పంచాయతీల్లో ఏ ఏ రకాలు పనులను చేపట్టాలో పంచాయతీల ద్వారానే గుర్తించి, పనుల నిర్వహణలో కూడా పంచాయతీల యొక్క భాగస్వామ్యం పెంచే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకుందని, నిధుల వాటా కూడా కేంద్రం మరియు రాష్ట్ర ప్రభుత్వాల నుండి 60:40 నిష్పత్తిలో ఉంటుందని, ఇందులో ప్రస్తుతం 318 రకాల పనులను చేపడతామన్నారు. వ్యవసాయ పనులున్న కాలంలో విడతల వారిగా రైతులకు కూలీల అవసరాలను బట్టి రెండు నెలలు పనులకు విరామం కూడా ఉంటుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో వీబీగారంగా జ్,సిబ్బంది అయిన సుధీర్ కుమార్, అరుణమ్మ,గణేష్, వెంకట్రామిరెడ్డి, నరసింహ, కూలీలు, మేట్లు పాల్గొన్నారు.

# ఏపీ ఎంసెట్ లో 128వ ర్యాంకు సాధించిన ఎస్డిజిఎస్ కళాశాల విద్యార్థి



**హిందూపురం, జూలై 02. అక్షర టైమ్స్:-** శ్రీ సత్య సాయి జిల్లాకు చెందిన యస్ డి జి యస్ కళాశాల విద్యార్థిని యస్, అక్షయ కు జిల్లా 2 వ ర్యాంక్ , రాష్ట్రస్థాయి 128వ ర్యాంకు రావడం జరిగింది. ఏపీ ఎంసెట్ ఫలితాలు విడుదల సందర్భంగా యస్ డి జి యస్ జూనియర్ కళాశాలకు చెందిన. ద్వితీయ సంవత్సరం బైపీసీ ఎస్ అక్షయ, జిల్లా సెకండ్ ర్యాంకు మరియు రాష్ట్రస్థాయి 128 వ ర్యాంకు ఎస్ అక్షయ సాధించడంతో ఈ ప్రాంత ప్రజలు , మిత్రులు, బంధువులు అభినందనలు తెలుపుతున్నారు. హిందూపురం మండలం కిరికెర గ్రామానికి చెందిన, ఎస్ శ్రీరాములు సరిత దంపతుల కుమార్తె. ఎస్ అక్షయ 137.59/160 మార్కులు సాధించి. కళాశాలకు జిల్లాస్థాయిలోను, రాష్ట్రస్థాయిలోను మంచి గుర్తింపు తెచ్చినందుకు కళాశాల కమిటీ బృందం. ప్రెసిడెంట్ రేవూరి చంద్రమోహన, సెక్రెటరీ బైసాని రాంప్రసాద్. వైస్ ప్రెసిడెంట్ దా సా సురేష్ ఉప కార్యదర్శి దా సా గంగాధర్, ట్రెజరర్ నందకిషోర్ , కమిటీ మెంబెర్ మకాం రమేష్ , ప్రిన్సిపాల్.డా, పోలయ్య , ఎస్ అక్షయ కు వారి కుటుంబ సభ్యులకు అభినందనల, శుభాకాంక్షలు తెలియజేశారు. మరియు కళాశాల అధ్యాపక బృందం అభినందనలు తెలిపారు.

## ఏపీ నుంచి దేశవ్యాప్తంగా 'వికసిత్ భారత్ గ్యారెంటీ ఫర్ రోజ్‌గార్ అజీవికా మిషన్' ప్రారంభం

**ఆమిద్యాలలో ఉపాధి కూలీలతో పథకానికి శ్రీకారం**




**ఉరవకొండ,జూలై02.అక్షర టైమ్స్:–** కేంద్ర ప్రభుత్వ ప్రతిష్టాత్మక 'వికసిత్ భారత్ గ్యారెంటీ ఫర్ రోజ్‌గార్ అజీవికా మిషన్ (ఎదీ+=రావీ)' పథకాన్ని ఆంధ్రప్రదేశ్ నుంచి దేశవ్యాప్తంగా ప్రారంభించారు. ఈ చారిత్రక కార్యక్రమానికి తిరుపతి జిల్లా రైల్వేకోడూరు వేదికగా నిలిచింది. కేంద్ర వ్యవసాయ, రైతు సంక్షేమ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ సంయుక్తంగా ఈ పథకాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఉరవకొండ మండల పరిధిలోని ఆమిద్యాల గ్రామంలో కూటమి నాయకులు ఉపాధి హామీ కూలీలతో కలిసి పథకాన్ని ప్రారంభించారు. ఉపాధి కూలీలకు అవగాహన కల్పిస్తూ కేంద్ర ప్రభుత్వం గ్రామీణ ప్రజల జీవనోపాధిని మరింత బలోపేతం చేసే లక్ష్యంతో ఈ పథకాన్ని అమలు చేస్తున్నట్లు తెలిపారు. ఈ పథకం ద్వారా గతంలో ఉన్న 100 రోజుల ఉపాధి హామీ పనిదినాలను 125 రోజులకు పెంచినట్లు నాయకులు పేర్కొన్నారు. పనిదినాల పెంపుతో గ్రామీణ పేద కుటుంబాలకు అదనపు ఉపాధి లభించి వారి ఆర్థిక పరిస్థితి మెరుగుపడుతుందని, గ్రామీణాభివృద్ధికి ఈ పథకం దోహదపడుతుందని వివరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు మాజీ ఎంపీపీ సంకరత్నమ్మ, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ బీసీ మారెన్న, కూటమి నాయకులు, ఉపాధి హామీ సిబ్బంది, పెద్ద సంఖ్యలో ఉపాధి కూలీలు పాల్గొన్నారు.

## మాదకద్రవ్యాల దుర్వినియోగం, అక్రమ రవాణాపై అవగాహన




**అనంతపురం,జూలై02.అక్షర టైమ్స్:–** బాలాజీ కాలేజ్ ఆఫ్ ఫార్మసీ, అనంతపురంలో నేడు "మాదకద్రవ్యాల దుర్వినియోగం, అక్రమ రవాణా నివారణ" అంశంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా సేల్ అండ్ ఎన్ఫోర్స్‌మెంట్ సూపరింటెండెంట్ బి. హనుమంతు హాజరై విద్యార్థులకు మాదకద్రవ్యాల వల్ల కలిగే దుష్పరిణామాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మాదకద్రవ్యాల వినియోగం యువత శారీరక, మానసిక, సామాజిక జీవితాలను తీవ్రంగా ప్రభావితం చేస్తుందని తెలిపారు. విద్యార్థులు చెడు అలవాట్లకు దూరంగా ఉండి, ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకొని విద్యపై పూర్తి దృష్టి సారించాలని సూచించారు. మాదకద్రవ్యాల అక్రమ రవాణా, వినియోగాన్ని అరికట్టేందుకు ప్రభుత్వం కఠిన చట్టాలను అమలు చేస్తోందని, ఎన్‌డీపీఎస్ చట్టం కింద నేరస్తులపై కఠిన చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు. అనంతరం కళాశాల ప్రిన్సిపాల్ డా. బి. ప్రదీప్ కుమార్ మాట్లాడుతూ.. విద్యార్థులు మాదకద్రవ్యాలకు దూరంగా ఉండి నైతిక విలువలతో కూడిన జీవనం సాగించాలని, సమాజానికి ఆదర్శప్రాయమైన పౌరులుగా ఎదగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ కార్యక్రమ అధికారి డా. డి. వెంకటనారాయణ, అధ్యాపకులు, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా బాలాజీ కాలేజ్ ఆఫ్ ఫార్మసీ చైర్మన్ డాక్టర్ కిషోర్ పల్లె మాట్లాడుతూ.. విద్యార్థులు విద్యతో పాటు సామాజిక బాధ్యతను అలవరుచుకొని మాదకద్రవ్యాలకు పూర్తిగా దూరంగా ఉండాలని, ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణంలో ప్రతి విద్యార్థి భాగస్వామి కావాలని ఆకాంక్షించినట్లు కళాశాల యాజమాన్యం తెలిపింది.

## ప్రతి కుటుంబానికి 125 రోజులు పనులు కల్పన..

**పోతుకుంట గ్రామపంచాయతీ క్లస్టర్ ఏపీ డి వెంకట చలపతి**



**ధర్మవరం,జూలై02.అక్షర టైమ్స్:–** ప్రభుత్వ ఆదేశాల మేరకు వి బి జి రామ్ జి ప్రోగ్రాం కేంద్ర ప్రభుత్వం తిరుపతి జిల్లాలో ప్రారంభించిన సందర్భంగా ధర్మవరం మండలం పోతుకుంట గ్రామపంచాయతీలో క్లస్టర్ ఏపీ డి వెంకటాచలపతి, డిప్యూటీ ఎంపీడీవో వెంకటేష్ చౌదరి ప్రారంభించారు. వారు మాట్లాడుతూ ప్రతి కుటుంబానికి 125 రోజులు పనులు కల్పన, కేంద్రము రాష్ట్రం భాగస్వామ్యంతో 60 శాతం కేంద్రము 40 శాతం రాష్ట్రము నిధులు సమకూర్చి విధంగా ఈ పథకం నందు మార్పులు తెలియజేయడం జరిగింది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధి హామీ సిబ్బంది, ఉపాధి హామీ శ్రామికులు పాల్గొన్నారు.

## యూటీఎఫ్ ముద్రించిన టెట్ మెటీరియల్ పుస్తకాలు ఆవిష్కరణ..

**మండల విద్యాశాఖ అధికారులు,యుటిఎఫ్ నాయకులు**




**ధర్మవరం,జులై02.అక్షర టైమ్స్:–** ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (యుటిఎఫ్ )రాష్ట్ర కేంద్రం ప్రచురించిన టెట్ 1 ఏ మెటీరియల్ పుస్తకాలను ధర్మవరం పట్టణంలోని ఎమ్మార్సీ కార్యాలయంలో మండల విద్యాశాఖ అధికారులు రాజేశ్వరి, గోపాల్ నాయక్, యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి శెట్టిపి జయచంద్రారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి , .రామకృష్ణ నాయక్ , జిల్లా కార్యదర్శి అమర్ నారాయణరెడ్డి రాష్ట్ర కౌన్సిలర్ మేరీ వర కుమారి పట్టణ యూటీఎఫ్ నాయకులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మండల విద్యాశాఖ అధికారులు మాట్లాడుతూ రాష్ట్ర కేంద్రం రూపొందించిన ఈ మెటీరియల్ను ప్రతి ఉపాధ్యాయుడికి ఉపయోగపడుతుందని ఉపాధ్యాయుల సౌకర్యార్థం యుటిఎఫ్ టెట్ పుస్తకాలు ముద్రించడం అభినందనీయమని తెలియజేశారు. యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి శెట్టిపి జయచంద్రారెడ్డి మాట్లాడుతూ 2010కి మునుపు నియామికమైన ఉపాధ్యాయులకు టెట్ నుంచి మినహాయి ఇవ్వాలని దీనికి కూటమి ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకొచ్చి పార్లమెంట్లో చట్టం చేసి టెట్ ను రద్దు చేయాలని ఒకవైపున పోరాటాలు కొనసాగిస్తూనే మరొకవైపున గౌరవ సుప్రీంకోర్టు తీర్పు మేరకు మేరకు ఉపాధ్యాయులను సన్నద్ధం చేయుటకే తక్కువ ధరలో ఈ పుస్తకాలను ముద్రించడం జరిగిందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలోజిల్లా ప్రధాన కార్యదర్శి రామకృష్ణ నాయక్, జిల్లా కార్యదర్శి అమర్ నారాయణరెడ్డి, రాష్ట్ర కౌన్సిలర్ మేరీ వర కుమారి , ధర్మవరం పట్టణ యుటిఎఫ్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు జింక హరి, రామాంజనేయులు, ధర్మవరం రూరల్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఆంజనేయులు వెంకట కిషోర్ ధర్మవరం డివిజన్ నాయకులు లక్ష్మయ్య,నాగిరెడ్డి, రాంప్రసాద్, సాయి గణేష్, రవి శేఖర, ప్రదీప్, ఆది శేషయ్య, గోపాల్ రావు , రఫీ అహ్మద్ తదితరులు పాల్గొన్నారు

# టెట్ అభ్యర్థులకు యూటీఎఫ్ చేయూత

**ప్రింటింగ్ ఖర్చుతోనే ప్రత్యేక టెట్ మెటీరియల్ విడుదల**

**ఉచిత శిక్షణతో పాటు నిపుణుల రూపొందించిన పుస్తకాలు అందజేత**



**కదిరి,జూలై02.అక్షర టైమ్స్:–** టెట్ పరీక్షలకు సిద్ధమవుతున్న ఉపాధ్యాయులకు అండగా నిలుస్తూ యూటీఎఫ్ ఆధ్వర్యంలో రూపొందించిన టెట్--1ఏ ప్రత్యేక మెటీరియల్‌ను గురువారం కదిరిలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల ప్రాంగణంలో ఘనంగా విడుదల చేశారు. నిపుణులైన ఉపాధ్యాయుల బృందం రూపొందించిన ఈ మెటీరియల్‌ను సేవాభావంతో కేవలం ప్రింటింగ్ వ్యయానికే అందజేస్తున్నట్లు యూటీఎఫ్ నాయకులు తెలిపారు. ఈ సందర్భంగా యూటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు డి. శ్రీనివాసులు మాట్లాడుతూ.. 2010కు ముందు అమలులో ఉన్న అర్హతలతో డీఎస్సీ ద్వారా ఎంపికైన ఉపాధ్యాయులకు టెట్ మినహాయింపు కల్పించాలని యూటీఎఫ్ ఎన్నో దశల్లో ప్రభుత్వానికి వినతిపత్రాలు సమర్పించడంతో పాటు ఉద్యమాలు నిర్వహించిందన్నారు. సుప్రీంకోర్టు తీర్పు వచ్చినప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం టెట్ రద్దుపై నిర్ణయం తీసుకోకపోవడం, రిట్ పిటిషన్ దాఖలు చేయకపోవడం విచారకరమన్నారు. అయితే ప్రత్యేక టెట్ నిర్వహణకు ప్రభుత్వం హామీ ఇచ్చిందని గుర్తు చేశారు. ఉపాధ్యాయుల పట్ల సామాజిక బాధ్యతలో భాగంగా యూటీఎఫ్ ప్రతిరోజూ ఉచిత టెట్ శిక్షణ తరగతులు నిర్వహిస్తోందని, అదే క్రమంలో పరీక్షలకు మరింత ఉపయోగపడేలా నిష్ణాతులైన ఉపాధ్యాయులతో ప్రత్యేకంగా రూపొందించిన టెట్ మెటీరియల్‌ను అందుబాటులోకి తీసుకొచ్చామని తెలిపారు. ఈ మెటీరియల్ టెట్ అభ్యర్థులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో జిల్లా నాయకులు మల్లికార్జున, రవివర్ధన్ రెడ్డి, సునీల్ కుమార్, మధుసూదన్, ఆజమ్ బాషా, యూటీఎఫ్ రాష్ట్ర కౌన్సిలర్ తాహెర్ వలి, రెడ్డి రాజేశ్, రమణ నాయక్, చాంద్ బాషా, బ్రహ్మ, నజీర్, ఇర్ఫాన్, సుధాకర్, పవన్, లక్ష్మీ ప్రసాద్, షఫీఉల్లా, రజనీ, రామసుబ్బయ్య, మహేంద్ర రెడ్డి, ఆదినారాయణ, ఖాదర్ బాషా, రజిత, ఖాజా మోహియోద్దీన్, బాలాజీ నాయక్తో పాటు పలువురు ఉపాధ్యాయులు పాల్గొన్నారు. కార్యక్రమం అనంతరం టెట్ మెటీరియల్‌ను ఉపాధ్యాయులకు అందజేశారు.

# మంత్రి సత్యకుమార్ యాదవ్ ఆదేశాలతో వేగవంతమైన ప్రధాన ఇరిగేషన్ కాలువ అభివృద్ధి పనులు

**శ్రీదేవి హాల్ సమీపంలో కొనసాగుతున్న ప్రధాన ఇరిగేషన్ కాలువ పనులను పరిశీలించిన హరీష్ బాబు**

**చెత్తతో కాలువలు మూసుకుంటే వర్షాకాలంలో ప్రమాదం తప్పదు**

**నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవు**

**సమస్య వచ్చిన తర్వాత కాదు.. ముందే పరిష్కారం మా విధానం: హరీష్ బాబు**



**ధర్మవరం,జూలై02.అక్షర టైమ్స్:–** ధర్మవరం పట్టణంలో వర్షాకాలంలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకూడదనే లక్ష్యంతో రాష్ట్ర వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మరియు వైద్య విద్య శాఖామాత్యులు, ధర్మవరం శాసనసభ్యులు సత్యకుమార్ యాదవ్, ఆదేశాల మేరకు పట్టణంలోని సమస్యాత్మక ప్రాంతాల్లో చర్యలు వేగవంతమవుతున్నాయి. ఇటీవల కురిసిన వర్షాల కారణంగా పలు ప్రాంతాల్లో రహదారులపై బురద పేరుకుపోవడం, కాలువల్లో నీరు నిల్వ ఉండడం, డ్రైనేజీ సమస్యలు తలెత్తడంతో మంత్రి స్వయంగా క్షేత్రస్థాయిలో పర్యటించి అధికారులకు పలు కీలక ఆదేశాలు జారీ చేసిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో గురువారం మంత్రి నియోజకవర్గ ఇన్‌చార్జ్ హరీష్ బాబు, శ్రీదేవి హాల్ సమీపంలోని ప్రధాన ఇరిగేషన్ కాలువ వద్ద కొనసాగుతున్న పనులను పరిశీలించారు. మంత్రి సత్య కుమార్ యాదవ్ ఆదేశాల మేరకు కాలువలో పేరుకుపోయిన పూడికను తొలగించే పనులు, కాలువ వెడల్పు, ఎత్తు పెంపు చర్యలు, అలాగే పరిసర ప్రాంతాల్లో జరుగుతున్న డ్రైనేజీ అభివృద్ధి పనుల పురోగతిని ఆయన సమీక్షించారు. ప్రత్యేకంగా ఒకప్పుడు సుమారు 15 అడుగుల వెడల్పుతో ఉన్న ప్రధాన ఇరిగేషన్ కాలువ ఆక్రమణల కారణంగా కేవలం ఒకటిన్నర అడుగు మేరకు కుదించబడిన పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని, కాలువను పూర్వ వైభవానికి తీసుకురావడానికి అధికారులు చేపడుతున్న చర్యలను హరీష్ బాబు నిశితంగా పరిశీలించారు. వర్షపు నీటి ప్రవాహానికి ఎటువంటి ఆటంకం కలగకుండా కాలువలోని పూడికను పూర్తిగా తొలగించి, నీటి పారుదల వ్యవస్థను బలోపేతం చేయాలని సూచించారు. ఈ సందర్భంగా కాలువ చుట్టుపక్కల నివసిస్తున్న ప్రజలకు హరీష్ బాబు ప్రత్యేక విజ్ఞప్తి చేశారు. ప్రధాన ఇరిగేషన్ కాలువలో ఎట్టి పరిస్థితుల్లోనూ చెత్తాచెదారం వేయకూడదని, కాలువలను చెత్త కుప్పలుగా మార్చడం వల్ల నీటి ప్రవాహానికి ఆటంకం ఏర్పడి వర్షాకాలంలో తీవ్ర ఇబ్బందులు తలెత్తుతాయని హెచ్చరించారు. శుభ్రమైన పరిసరాల పరిరక్షణలో ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని కోరారు. అలాగే కాలువ సమీపంలో ఉన్న చేనేత మరియు నేసిన చీరలకు రంగులు అద్దే ఫ్యాక్టరీల యజమానులకు కూడా స్పష్టమైన సూచనలు చేశారు. ఫ్యాక్టరీలలో ఉత్పత్తి అయ్యే రంగుల వేస్ట్ వాటర్‌ను నేరుగా కాలువలోకి విడుదల చేయరాదని, నిబంధనలకు అనుగుణంగా సరైన పైపులైన్ మరియు శుద్ధి విధానాలను పాటిస్తూ మాత్రమే డ్రైనేజీ వ్యవస్థకు అనుసంధానం చేయాలని సూచించారు. పర్యావరణానికి హాని కలిగించే విధంగా వ్యవహరించిన వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. అలాగే శ్రీదేవి హాల్ పరిసర ప్రాంతాల్లో డ్రైనేజీ లైన్లకు సంబంధించిన పనులు నాణ్యతతో, వేగంగా పూర్తి చేయాలని సంబంధిత సిబ్బందికి సూచించారు. వర్షాకాలంలో చిన్న నిర్లక్ష్యం కూడా ప్రజలకు పెద్ద ఇబ్బందులకు దారితీస్తుందని పేర్కొంటూ, మంత్రి విజన్‌కు అనుగుణంగా పట్టణంలో శాశ్వత పరిష్కారాలే లక్ష్యంగా పనులు సాగాలని అన్నారు. ధర్మవరం పట్టణ అభివృద్ధి, పారిశుధ్యం, ప్రజా సౌకర్యాల మెరుగుదల విషయంలో మంత్రి సత్య కుమార్ యాదవ్ ప్రత్యేక దృష్టి పెట్టారని, ప్రజలకు ఇబ్బంది కలిగించే ప్రతి సమస్యపై వేగంగా స్పందిస్తూ శాశ్వత పరిష్కార దిశగా చర్యలు కొనసాగుతున్నాయని హరీష్ బాబు తెలిపారు.

## రిజిస్ట్రేషన్ శాఖలో విడుదలైన జీవో ఎంఎస్ నెంబర్ 396 ను ఉపసంహరించుకోవాలి

**అధ్యక్షులు జావిద్**



**ధర్మవరం,జులై02.అక్షర టైమ్స్:–** రిజిస్ట్రేషన్ శాఖలో ప్రైవేట్ భాగస్వామ్యం విషయమై విడుదలైన జీవో ఎంఎస్ నెంబర్ 396 ను ఉపసంహరించుకోవాలని దస్తావేజు లేఖరులు అండ్ స్టాంప్ వెండర్స్ సంక్షేమ సంఘం అధ్యక్షులు జావిద్, ఉపాధ్యక్షులు భాస్కర్, కార్యదర్శి మహేంద్ర, కోశాధికారి మల్లికార్జున తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సబ్ రిజిస్టర్ కార్యాలయంలో నల్ల బ్యాడ్జీలు ధరించి రాష్ట్ర సంఘం పిలుపుమేరకు ఈ నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగిందని తెలిపారు. ప్రభుత్వం విడుదల చేసిన ఆ జీవోను వెంటనే ఉపసంహరించుకోవాలని వారు డిమాండ్ చేశారు. అదేవిధంగా ప్రైవేటీకరణ విధివిధానాలను వ్యతిరేకిస్తూ రిజిస్ట్రేషన్ కార్యాలయాల్లో ఫ్రంట్ ఆఫీసులను ఏర్పాటు చేసి వాటిని కార్పొరేట్ సంస్థలకు అప్పగించాలని ప్రయత్నం చేయడం సరైన పద్ధతి కాదని తెలిపారు. దీనివల్ల దస్తావేజు లేఖరులు వారి సహాయకులు కంప్యూటర్ ఆపరేటర్లు జీవనోపాధి కోల్పోవలసి వస్తుందని తెలిపారు. చట్టబద్ధతలేని ప్రైవేటు పరం చేయాలని ప్రభుత్వ నిర్ణయాన్ని తీసుకోవడం చాలా దారుణమని, ఇలాంటి మార్పుల వల్ల అవకతవకలు జరిగి ప్రజలు ఇబ్బందులు పడే ప్రమాదం ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్యవర్గ సభ్యులు సుధాకర్, వెంకటేష్ ,ధను, లేఖరులు రామాంజనేయులు, బాలాజీ, వాజీ ,గోపి, కీర్తి, నాగార్జున, మల్లికార్జున, సదాశివ, కార్తీక్, బాబు, మణిదీప్, శివారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు ఎన్సిసి ఎన్రోల్మెంట్ ఎంపిక




**ధర్మవరం,జూలై02.అక్షర టైమ్స్:–** పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల ధర్మవరంలో ఉన్నది. ఈ పాఠశాల నందు ఎన్రోల్మెంట్ (క్యాడేట్స్ ఎంపిక ) జరిగిందని ప్రధానోపాధ్యాయులు ఈ రామకృష్ణ తెలిపారు అనంతరం వారు మాట్లాడుతూఈ ఎన్రోల్మెంట్ కి 6 ఏ బేటాలియన్ అనంతపురం నుండి సుబేధర్ కైలాష్ ,హవాల్దార్ గోపి పాఠశాల విద్యార్థులకు దేహ దారుఢ్య పరీక్షలు అయినా రన్నింగ్, పుషప్స్ తదితర పరీక్షలు నిర్వహించి 50 మంది విద్యార్థులు ఎంపికయారని వారు తెలిపారు. అనంతరం కేర్ టేకర్ ఆఫీసర్ నాగేంద్ర మాట్లాడుతూ విద్యార్థులను క్రమశిక్షణ, దేశభక్తి పెంపొందించడానికి, దేశానికి సేవ చేసే అవకాశం రావటాని హర్షం వ్యక్తం చేస్తూ విద్యార్థులను అభినందించారు.

## థాంక్యూ సునీత మేడం మీ సహకారాన్ని మరువలేం

**ఓపిఎస్ అమలుపై ఎమ్మెల్యే పరిటాల సునీతకు ఉద్యోగుల కృతజ్ఞతలు**

**ఎమ్మెల్యే సునీతకు సన్మానం చేసిన ఉద్యోగులు**

**కూటమి ప్రభుత్వం ఉద్యోగుల పక్షాన ఎప్పటికీ ఉంటుందన్న ఎమ్మెల్యే సునీత**



**అనంతపురం,జూలై02.అక్షర టైమ్స్:–** పాత పెన్షన్ స్కీమ్ (ఓపీఎస్) వర్తింపజేస్తూ ఇటీవల ప్రభుత్వం నిర్ణయం తీసుకున్న నేపథ్యంలో ప్రభుత్వ ఉద్యోగులు ముఖ్యంగా పోలీస్ శాఖ నుంచి అనంతపురం సత్యసాయి జిల్లాలకు చెందిన 80 మంది పోలీస్ కానిస్టేబుల్స్ ఎమ్మెల్యే పరిటాల సునీతకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. పాతపెన్షన్ కు అర్హులైనప్పటికీ కాంట్రిబ్యూటరీ పెన్షన్ కే (సీపీఎస్) పరిమితమైన 10,715 మంది ఉద్యోగులకు కూటమి సర్కారు పాత పెన్షన్ స్కీమ్ (ఓపీఎస్) వర్తింపజేస్తూ ఇటీవల నిర్ణయం తీసుకుంది. సుమారు రెండు దశాబ్దాల పాటు ఉద్యోగులు ఇందుకోసం అనేక పోరాటాలు చేశారు. ఎన్నో ఏళ్లుగా పెండింగ్ లో ఉన్న సమస్యలను పరిష్కరించాలని ఎమ్మెల్యే పరిటాల సునీత ముఖ్యమంత్రి చంద్రబాబుతో పాటు సంబంధిత మంత్రుల దృష్టికి తీసుకెళ్లారు. తాజాగా ప్రభుత్వం ఓపీఎస్ అమలు చేస్తూ నిర్ణయం తీసుకున్న నేపథ్యంలో ప్రభుత్వ ఉద్యోగులు ఎమ్మెల్యే పరిటాల సునీతను కలిశారు. అనంతపురంలోని క్యాంపు కార్యాలయంలో ఘనంగా సన్మానించి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఉద్యోగులు మాట్లాడుతూ సుదీర్ఘ కాలంగా పెండింగ్ లో ఉన్న సమస్యల పరిష్కారంతో ఉద్యోగులకు ఎంతో ప్రయోజనం కలుగుతోందని తెలిపారు. నాడు ఉద్యోగాలు ఇచ్చింది... పాత పెన్షన్ ఇచ్చి భరోసా కల్పించింది చంద్రబాబేనని అన్నారు. ఉద్యోగుల సంక్షేమం, భవిష్యత్, భద్రత, న్యాయమైన డిమాండ్ల పరిష్కారం దిశగా ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటుందని ఆశాభావం వ్యక్తం చేశారు. కూటమి ప్రభుత్వం ఎప్పటికీ ఉద్యోగుల పక్షాన నిలబడుతుందని ఎమ్మెల్యే సునీత అన్నారు. ప్రస్తుతం రాష్ట్రం ఆర్థికంగా కష్టాల్లో ఉన్నప్పటికీ... అన్ని వర్గాలకు ఇచ్చిన హామీలు అమలు చేస్తోందన్నారు. ఉద్యోగులు తమకి ఎప్పటికీ మొదటి ప్రాధాన్యతగానే ఉంటారని ఆమె స్పష్టం చేశారు.

## ప్రజల కలను నిజం చేసిన నాయకత్వం.!



**తాడిపత్రి, జూలై 02. అక్షర టైమ్స్:–** పట్టణంలోని 30వ వార్డు భగత్ సింగ్ నగర్లో ఎన్నో సంవత్సరాలుగా చివరి సందులో సుమారు 10 కుటుంబాలు నివసిస్తున్నాయి. సరైన రోడ్డు లేక, డ్రైనేజీ లేక, తాగునీటి సౌకర్యం కూడా లేక ఇబ్బందులు ఎదుర్కొన్న ఈ ప్రాంతం, తాడిపత్రి ఎమ్మెల్యే జె.సి. అశ్మిత్ రెడ్డి నాయకత్వంలో కొత్త రూపు సంతరించుకుంటోంది. ప్రజల అవసరాలను గుర్తించి చేపట్టిన అభివృద్ధి పనుల్లో భాగంగా తాగునీటి పైపులైన్ ఏర్పాటు చేశారు. భూగర్భ డ్రైనేజీ వ్యవస్థను నిర్మించారు. నాణ్యమైన సిమెంట్ రోడ్డు నిర్మించి ప్రజల రాకపోకలకు శాశ్వత పరిష్కారం కల్పించారు. "ప్రజలకు ఇచ్చిన మాటను చేతల్లో చూపించే నాయకత్వమే నిజమైన నాయకత్వం" అనే విషయాన్ని ఈ అభివృద్ధి పనులు మరోసారి నిరూపిస్తున్నాయి. తాడిపత్రి అభివృద్ధే లక్ష్యంగా ప్రతి వార్డులో మౌలిక సదుపాయాలను కల్పిస్తూ ముందుకు సాగుతున్న ఎమ్మెల్యే జె.సి. అశ్మిత్ రెడ్డి కి భగత్ సింగ్ నగర్ ప్రజలు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నారు. అదేవిధంగా ఇక్కడి సమస్యలను నాయకుల, అధికారుల దృష్టికి తీసుకెళ్లి మౌలిక వసతులు కల్పించేల చేసిన కౌన్సిలర్ మల్లికార్జున కు సైతం స్థానిక ప్రజలు కృతజ్ఞతలు తెలియజేశారు.

